


## ప్రజల సమస్యలపై అధికారులు స్పందించాలి

వివరాలు 02లో..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 30, జూన్ 2024 | పేజీలు: 04






## టీపీసీసీ రేసులో

# బలరాం నాయక్

### గిరిజన సామాజికవర్గం వైపే అధిష్టానం మొగ్గు!

### సీఎం రేవంత్ అత్యంత సన్నిహితుడిగా బలరాం నాయక్‌కు పేరు..

### కాంగ్రెస్‌కి విధేయుడిగా గుర్తింపు - అన్ని కోణాల్లో పరిశీలించనున్న పెద్దలు..

హైదరాబాద్ (నేటి న్యూస్ ఫోకస్ ప్రత్యేక ప్రతినిధి) జూన్29: తెలంగాణ పీసీసీ పదవికై పోటీ రసవత్తరంగా కొనసాగుతోంది. ఇప్పటికే ఢిల్లీలో కొందరు నేతల చక్రం తిప్పుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రత్యేక తెలంగాణంలో కూడా అధికులుగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారు. బీసీలో ఒక సామాజిక వర్గం రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవిలో కొనసాగారు. అయితే అప్పటి నుండి ఇప్పటి వరకు దళిత, గిరిజన వర్గాలకు ఆ ఆవకాశం రాక పోవడం, దాని దరిదాపుల్లోకి కూడ పోకపోవడం విచారకరం. కాగా ఈ దఫా గిరిజన సామాజిక వర్గంలోని లంబాడి బిడ్డ, పార్టీ సీనియర్ నాయకులు, ఒక పర్యాయం కేంద్ర మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఎంపీ బలరాంనాయక్ పేరు వినిపిస్తోంది.అధిష్టానం కూడ ఆయన పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి మిగతా 2లో..





# మాజీ మంత్రి డి.శ్రీనివాస్ మృతి కాంగ్రెస్‌కి తీరని లోటు

- సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పిసిసి అధ్యక్షుడిగా, మంత్రిగా ఎనలేని సేవలు అందించిన మాజీ మంత్రి డి. శ్రీనివాస్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టల కోసం ఆయన గట్టిగా కృషి చేశారని తెలంగాణ ఉద్యమ సమయంలోను తన ప్రత్యేకతను చాటుకున్నారని గుర్తు చేశారు. ఈ మేరకు ఆయన ఆత్మకు శాంతి చేకూరి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలుపుతున్నానని ప్రకటనలో పేర్కొన్నారు.



# తిరుమలగిరి లేక్ చుట్టూ రింగ్ సేవర్ పనులు ప్రారంభోత్సవం

- కార్యక్రమానికి హాజరైన బ్రిగేడియర్ సోమశంకర్, సీఈఓ మధుకర్ నాయక్, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్..

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్–జూన్ 29:**

కంటోన్మెంట్ నియోజకవర్గ తిరుమలగిరిలోని మలాని, కాలనీలో హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్. ఎస్.ఎస్.బి సహకారంతో 15వ ఫైనాన్స్ కమీషన్ నిధులతో తిరుములగిరి సరస్సు పునరుద్ధరణ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రిగేడియర్ సోమశంకర్, బోర్డ్ సీఈఓ మధుకర్ నాయక్, శాసనసభ్యులు శ్రీ గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తిరుమలగిరి సరస్సు పునరుజ్జీవనంలో భాగంగా, సరస్సు అంచున 450 మీటర్ల డయాతో రింగ్ మురుగు వేయబడింది. తద్వారా మురుగు నీరు సరస్సులోకి ప్రవేశించకుండా, చిన్నకమెల వద్ద మురుగు నీటి నిల్వను పరిష్కరించడానికి, చిన్నకమెల పక్కనే పంప్ హౌస్ కూడా నిర్మించబడిందాని వారు తెలిపారు. తద్వారా అందించిన అవుట్‌లెట్‌కు మురుగు నీటిని ఎత్తివేసేందుకు మరియు పంప్ చేయడానికి నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నాగినేని సరిత, స్థానిక నాయకులు పాల్గొన్నారు.







# టీపిసీసీ రేసులో బలరాంనాయక్..!



(మొదటిపేజీ తరువాయి..)

ఇప్పటి వరకు రెడ్డి సామాజిక వర్గం ఎక్కువ మంది రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి చేపట్టగా వెలమ సామాజిక వర్గం నుండి ఎం. సత్యనారాయణరావు, బీసీ సామాజిక వర్గం మున్నూరు కాపు కులం నుండి ధర్మపురి శ్రీనివాస్, కే.కేశవరావు, పొన్నాల లక్ష్మయ్యలు పీసీసీ పగ్గాలు చేపట్టారు. అయితే రెడ్డి సామాజిక వర్గం అధ్యక్షులుగా పని చేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేయగా...తాజాగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవిలో కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలో అధిష్టానం(ఢిల్లీ పెద్దలు) టీ పీసీసీ పగ్గాలు ఎవరికి ఇవ్వాలనే యోచనలో కసరత్తు ముమ్మరం చేస్తుంది. కాగా బీసీలోని గౌడ సామాజిక వర్గం, ముదిరాజ్ సామాజిక వర్గం నేతలు పీసీసీ పీఠం కోసం ఢిల్లీ స్థాయిలో పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. గిరిజన సామాజిక వర్గంలోని లంబాడి కులంకు చెందిన ఎంపీ బలరాం నాయక్ పార్టీలో సీనియర్ నాయకుడు. గ్రూపులకు దూరంగా ఉంటాడు. చోటా,మోటా నేతలతో కలుపుగోలుగా ఉంటారు. అందరికి తలలో నాలుకలాగ ఉంటారనే పేరుంది. ఇంత వరకు పీసీసీ పదవిలో లంబాడీకులకు అవకాశం దక్కలేదని, ఈ సారి ఇస్తే బాగుంటదనే అభిప్రాయం కాంగ్రెస్ పార్టీ వర్గాలో వినిపిస్తోంది. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీని, ఇంతింత్కైన వటుడిరత్కైనట్లు తెలంగాణ రాష్ట్రంలో ఎదుగుతున్న బీజేపీ పార్టీని ఎదురుకునే సత్తా ఉన్న సమర్థవంతమైన నాయకుడు బలరాం నాయక్ అని పలువురు భావిస్తున్నారు. బలరాం నాయక్‌కు పీసీసీ పగ్గాలు ఇస్తే గిరిజన సామాజిక వర్గాన్ని ప్రోత్సహించినట్లు అవుతదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మరోపక్కా అందరిని కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేసే బలరాంనాయక్‌కు టీపీసీసీ పగ్గాలు ఇస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక ఢిల్లీ పెద్దల నిర్ణయం మీద ఆధారపడి ఉంది. టీపీసీసీ అధ్యక్షుడిగా పోరిక బలరాంనాయక్ అవకాశం రావాలని కోరుకుందాం..

# ప్రజల సమస్యలపై అధికారులు స్పందించాలి

- అవినీతి అనేది మా ప్రభుత్వంలో ఉండొద్దు
- పేదింటి ఆడబిడ్డ తల్లులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ అందజేత
- చివరి సర్వసభ్య సమావేశంలో పలువురికి పదవి విరమణ, సన్మాన కార్యక్రమం
- సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ





**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి,(నేటి పోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్, జూన్ 29:**

ప్రజల సమస్యలపై అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు స్పందించే విధంగా ముందుండాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం అమ్రాబాద్ మండలం కేంద్రంలోని ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని ప్రజలకు ఎలాంటి సమస్య ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. సర్వసభ్య సమావేశంలో ఆ శాఖల అధికారులు గ్రామాల్లో జరుగుతున్న పనులు, జరగబోయే పనుల గురించి క్షుణ్ణంగా నివేదికను చదివి వినిపించారు. విద్య, వైద్యం, ఎలక్ట్రానిక్, సాగునీరుపై అధికారులు నిర్లక్ష్యం వహించకుండా తప్పకుండా స్పందిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. గ్రామాలలో విద్యుత్ సరఫరా అంతరాయం జరిగితే ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. అవినీతికి తావు లేకుండా చూడవలసిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. తథానంతరం ఈ కార్యక్రమం చివరి సర్వసభ్య వేదికగా నిలవడంతో జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలకు పదవి విరమణ కార్యక్రమం అవడం పట్ల ఎమ్మెల్యే స్వయంగా పలువురికి పూలమాలలు, వేసి సత్కరించి అభినందించారు. అనంతరం పేదింటి ఆడబిడ్డల కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేయడం జరిగింది. అన్ని బలాలకంటే ప్రజాబలం గొప్పదని, కాంగ్రెస్ పార్టీ ప్రజాబలంతో రాష్ట్ర సంక్షేమ పాలన అందిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్, అమ్రాబాద్ మండల జెడ్పిటిసి డాక్టర్ అనురాధ, ఎంపీపీ శ్రీనివాసులు, అన్ని గ్రామ పంచాయతీల ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# ధరణి దరఖాస్తులు వారంలో పరిష్కరించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం రోజుల గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అంశంపై శనివారం సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి దరఖాస్తులన్నీ వేగంగా పరిష్కారం చేయాలని కలెక్టర్లకు సూచిం చారు. అనంతరం కలెక్టర్ తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్, ఆర్డివో, అదనపు కలెక్టర్ రెవె న్యూ, కలెక్టర్ వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాలన్నారు. దరఖాస్థులను అనవసర కారణాలతో రిజెక్ట్ చేయకుండా, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. రాబోయే వారం రోజులు అందరూ తహసీల్దార్లు రోజుకు 100 చొప్పున దరఖాస్తులు పరిష్కారం చేయాలన్నారు. దరఖాస్తుల్లో ఎక్కువ భాగం పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్, టీఎల్33, డేటా కరెక్షన్ వంటి సులువుగా పరిష్కరించగలవే ఉన్నాయని, వాటిని వేగవంతం చేయాలన్నారు. అవసరం అనుకున్న చోట భౌతికంగా ఫీల్డ్‌కి వెళ్లి పరిష్కార మార్గం చూపాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఓ భాను ప్రకాష్, ఆర్డివో పద్మావతి, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ శాఖలోని సీనియర్ అసిస్టెంట్లకు గజిటెడ్ హెూదా ఇప్పించండి..

- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి ఉద్యోగుల వినతి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

పంచాయతీ రాజ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహించే ఉద్యోగులకు గెజిటెడ్ హెూదా ఇప్పించాలని పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం నాయకులు శనివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గట్టు మీది భాను ప్రసాద్ ఆధ్వర్యంలో చిన్నారెడ్డిని కలిసి తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఈ మేరకు చిన్నారెడ్డి స్పందిస్తూ ఏపీలో ఆరు సంవత్సరాల క్రితం గెజిటెడ్ హెూదా కల్పించారని ఇక్కడ ఎందుకు కల్పించలేదో వెంటనే సంబంధిత మంత్రితో చర్చించి న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శి రషీద్, సిబ్బంది లక్ష్మి కాంత్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, విజయలక్ష్మి, రవి, నారాయణ, భార్గవ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.







# డిండి ప్రాజెక్టు రైట్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు





**అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ జూన్ 29:**

ఈరోజు ఉప్పునుంతల మండలం పరిధిలోని లత్తిపూరు, గువ్వలంపల్లి, పెనిమిళ్ళ తదితర గ్రామాలకు నల్లగొండ జిల్లా డిండి ప్రాజెక్టు కుడి చేయడం కాలువల ద్వారా దిగువన పంట పొలాలకు సాగు నీటిని విడుదల చేసిన డిసిసి అధ్యక్షులు అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మరియు దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ ప్రభుత్వం నుండి మేల్కొని నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరకు రైతులు ధనవంతులు కావాలని ఉద్దేశంతో రైతులకు అన్ని అండదండలుగా ఉండాలని ఉద్దేశంతో ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు శ్రీశైలం బ్యాక్ వాటర్ కే ఎల్ ఐ ద్వారా నీరు తీసుకొచ్చిన ఘనత మరియు సబ్సిడీ ఎరువులు సబ్సిడీ విత్తనాలు ఇచ్చి రైతులను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని తెలియజేశారు. నేడు కూడా రైతులు అన్ని విధాలుగా లబ్ధి చెందాలని ఉద్దేశంతో త్వరలో ఏకకాలంలో గతంలో చేసినట్టుగా రెండు లక్షల రుణమాఫీ రేవంత్ రెడ్డి గారి సర్కారు చేస్తుందని తెలియజేశారు. ఈ కెనాల్‌కు అన్ని విధాలుగా అధికారులతో లేదా ఉపాధి హామీ అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయించి చివరి ఆయకట్ట వరకు మీరు అందించే విధంగా చూస్తామని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్టనంత రెడ్డి గారు మండల జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి గారు, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ మండల ఇన్చార్జి శేఖర్ గౌడ్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుండమోని శ్రీశైలం, వార్డ్ నెంబర్ భాస్కర్, వివిధ గ్రామాల నాయకులు ఎడ్ల జగన్, లచ్చిమి పత్తి, మాజీ సర్పంచ్ గున్నమామిడి లింగమయ్య, ఇరట్ వన్ పల్లె మాజీ సర్పంచ్ లింగమయ్య, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలయ్య గుట్టను పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా ఆధునికరించండి

- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి బిజెపి నాయకుల వినతి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి శివారులోని తిరుమలయ్య గుట్టకు 200 ఏళ్ల చరిత్ర ఉందని అక్కడ ఎంతో విలువైన వృక్షజాతి తో పాటు ఔషధ మొక్కలు ఉన్నాయని దానిని పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా ఆధునీకరించాలని బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేశారు. శనివారం ఆయనను కలిసి ఆలయ కళ్యాణ మండపం ఆహ్లాదకరమైన పార్కు గుట్టకు వెళ్లి మలుపు దగ్గర 58 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు ఐదు గుంటల భూమి ఇవ్వాలని కోరారు. ప్రతి ఏటా మాసంలో భక్తులు తిరుమలనాథ స్వామిని దర్శించుకునేందుకు వేల కొలది వస్తున్నారని అందుకు అనుగుణంగా తిరుమలయ్య గుట్టను మరింత ఆధునీకరించి సుందర ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా, మాజీ జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన, కవిత, సూగూరు లక్ష్మి, కవిత పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్, పీఎం. రాము, విజయసాగర్, అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







# వనపర్తి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపారు

- ప్రాదేశిక సభ్యుల సేవలు చిరస్మరణీయం..
- జడ్పీ చివరి సమావేశంలో ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా ఏర్పాటు అయిన తర్వాత మొదటి ప్రాదేశిక సభ్యులు జిల్లా అభివృద్ధికి ఎంతో దోహదం చేశారని వారి సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన చివరి సర్వ సభ్య సమావేశానికి కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం, సత్వర అభివృద్ధి కొరకు చిన్న జిల్లాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అందులో భాగంగానే వనపర్తి జిల్లాగా 2016లో ఏర్పడిందన్నారు. 2019లో కొత్తగా ఏర్పడిన జిల్లా పరిషత్ అందులో ఎన్నికైన స్థానిక సంస్థల ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు వనపర్తి జిల్లా అభివృద్ధికి ఎంతగానో కృషి చేసారని కొనియాడారు. ఇంకా మిగిలిపోయిన అభివృద్ధి పనులకు తమ వంతు సహకారం అందించి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన జిల్లాగా అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వము విద్య, వైద్యం వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. విద్యను అభివృద్ధి పరచడంలో భాగంగా అన్ని పాఠశాలలో విద్యార్థులకు ఉదయాన్నే అల్పాహారం, మధ్యాహ్నం భోజనం సాయంత్రం స్నాక్స్ ఇచ్చే విధంగా త్వరలోనే కార్యాచరణ చేపట్టడం జరుగుతుందన్నారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేసేందుకు కార్యాచరణ ప్రారంభమైందని, రెండో దశలో మరిన్ని పోస్టులు భర్తీ చేసి విద్యా శాఖను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు.

ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం టాటా కన్సల్టెన్సీ తో ఒప్పందం చేసుకుని నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేస్తుందన్నారు. నైపుణ్యం ఉన్న విద్యార్థులు ఏ ప్రాంతంలోనైనా ఉపాధి పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. వనపర్తి జిల్లాలో సైతం ఒక నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వైద్యశాఖపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు, సిబ్బందిని నియమించి ప్రజలకు మెరుగైన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు రిజర్వాయర్ కింద ఉన్న ప్రతి నిర్ధారిత ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. వనపర్తి జిల్లాలో ఇప్పుడు ఉన్న సాగునీటి పథకాలకు అప్పటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఒకేసారి ఏడువేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి ప్రాజెక్టుల ఏర్పాటుకు కృషి చేసిందన్నారు. ఆగస్టు 15 లోపు రైతుల రుణమాఫీ చేసి తీరుతుందని తెలియజేశారు.

సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ సమావేశము చాలా హుందాగా నిర్వహించారని అభినందించారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలను అన్ని జిల్లా అధికారులు, జిల్లా యంత్రాంగం నోట్ చేసుకోవడం జరిగిందని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ప్రజాప్రతినిధులకు జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. మొదటి ప్రజా పరిషత్ కార్యవర్గ సభ్యులకు జులై 4 తో గడువు ముగుస్తున్నందున సభ్యులందరికీ తన శుభాకాంక్షలు తెలియజేసారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్ లోక్నాథ్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా మొదటి జిల్లా పరిషత్ కార్యవర్గానికి చైర్ పర్సన్ గా తనకు మొదటి అవకాశం రావడం పై సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా వనపర్తి జిల్లాకు అభివృద్ధి పథంలో నడిపేందుకు తన వంతు కృషి చేశానని అందుకు కార్యవర్గ సభ్యులు, జిల్లా అధికారులు ఎంతో సహకారం అందించారని అందుకు ధన్యవాదాలు తెలిపారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, వైస్ చైర్ పర్సన్ వామన్ గౌడ్, జడ్పి సి. ఈ. ఓ యాదయ్య, కార్యవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## కుల సంఘాల భవనాలను నిర్మిస్తాము: ఎమ్మెల్యే శ్రీ గణేష్

- నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు కూడా కృషి చేయాలి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 29:**

కంటోన్మెంట్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని, శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. శనివారం బొల్లారం లోని బాబా సాహెబ్ అంబేద్కర్ యువక సంఘము ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... నియోజకవర్గం అభివృద్ది చేయడానికీ అధికారుల సహకారం అవసరమని అన్నారు.. నిధులు మంజూరు చేయడానికీ సిద్ధంగా ఉన్నాం.. అదికారులు కూడా నియోజకవర్గం అభివృద్ది చేయడానికీ తమవంతు ప్రయత్నాలు చేయాలనీ సూచించారు.. అదేవిధంగా బాబా సాహెబ్ అంబేద్కర్ యూవక సంఘం కమ్యూనిటీ హాల్ ను సంఘము అభ్యర్దన మేరకు అన్నీ హంగులతో తీర్చిదిద్దుతామని అన్నారు.. బోర్ వెల్, కిచెన్, టాయిలెట్స్, మరి కొంత భాగం నిర్మాణం చేయడానికీ నిధులు మంజూరు చేస్తానని వారికి హామీ ఇచ్చారు.. బొల్లారం ప్రాంతం లోని అన్ని కుల సంఘాల కు చెందిన సామజిక భావనలను దశల వారీగా అభివృద్ది చేసుకుంటూ ముందుకు సాగుతమన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయ ప్రకాష్, బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఖదిర్, రాజ గోపాల్, మాజి వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, టీపీసిసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె. నరసింహన్, జీవి బాల రాజ్, బాబా సాహెబ్ అంబేద్కర్ యువక సంఘము అద్యక్షుడు బీ.అర్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు, నాగేష్, నర్సింగ్ రావు, అశోక్, విశాల్, సన్నీ, పవణ్, శ్రవణ్, క్యామి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తాం..

- ఉపాధి అవకాశాలు కల్పిస్తాం: ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట (నేటి ఫోకస్న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ జూన్ 29:**

బల్మర్ మండలం కొండనాగుల గ్రామలో మాతృభూమి స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో గత మూడు నెలలుగా ఎంబ్రాయిడరిలో శిక్షణ పొందిన మహిళలకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శిక్షణ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ చాలా రోజులుగా మాతృభూమి సంస్థ ఆధ్వర్యంలో జరిగే సేవా కార్యక్రమాలు ఆదర్శనీయంగా ఉన్నాయని, కొండనాగుల గ్రామంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో స్వయం ఉపాధి కల్పన కోసం ఎంబ్రాయిడరీ శిక్షణ ఇచ్చి అభివృద్ధి చేయడం చాలా అభినందనీయమని.. ఇలాంటి అవకాశాలను మహిళలందరూ ఉపయోగించు కొని ముందుకెళ్లాలని, ఇలాంటి కార్యక్రమములు మరిన్ని మాతృభూమి సంస్థ అచ్చంపేటలో చేయడానికి ముందుకు వస్తే ప్రభుత్వపరంగా సహకరిస్తామని అలాగే నియోజకవర్గ కేంద్రంలో మాతృభూమి స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం నిర్మాణం కోసం సహకరిస్తామని తెలిపారు. మాతృభూమి ఫౌండర్ మంజుల రమాకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ట్రస్టు చైర్మన్, అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టరు అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అన్ని రంగాల్లో ముందుంటుందని, అలాగే రాబోయే రోజుల్లో టైలరింగ్ శిక్షణ కోసం మాతృభూమి సంస్థకు 10 కుట్టు మిషన్లను అందజేస్తామని తెలిపారు. బల్మూరు ఎంపీపీ శ్రీమతి అరుణ నరసింహారావు మాట్లాడుతూ మా కోరిక మేరకు ఈ శిక్షణ శిబిరం ఏర్పాటు చేసిన ఫౌండర్ మంజుల కృతజ్ఞతలని తెలిపారు. మాతృభూమి అధ్యక్షులు రమాకాంత్ సంస్థ ఉద్దేశాలను సంస్థ యొక్క లక్ష్యాలను వివరించారు, అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు మాతృభూమి ఆధ్వర్యంలో తయారుచేసిన బట్ట సంచులను ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణకి అందజేయడం జరిగింది. మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీ విష్ణుమూర్తి, పుట్ట శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్రెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీపతిరావు, నాయకులు మసన్న, రాంప్రసాద్, అశోక్, శంకర్ గౌడ్, మల్లయ్య, మహమూద్, మాతృభూమి ఫౌండర్ మంజుల, అధ్యక్షులు రమాకాంత్ , సిబ్బంది చెన్నకేశవులు, పార్వతమ్మ, చంద్రకళ, నస్రిన్ తదితరులు పాల్గొన్నారు.



